

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad


ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 263 పేజీలు - 08 వెల - 05/-

శనివారం 19-09-2026


## అర్హులైన వీఆర్ఏలను వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలి



# దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్



- ఎండీఎల్‌తో ఏపీ ప్రభుత్వం ఒప్పందం
- ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఎంవోయూ
- రూ.15,000 కోట్ల పెట్టుబడి.. 45 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏడాదికి 12 లక్షల టన్నుల భారీ నౌకల నిర్మాణ సామర్థ్యంతో షిప్ యార్డు

అమరావతి, సెప్టెంబర్ 18:ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రముఖ షిప్‌బిల్డింగ్, మెరైన్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా మరో కీలక ముందడుగు పడింది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటుకు మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (వీణూ)తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో సచివాలయంలో ఎండీఎల్, ఏపీ మారిటైమ్ బోర్డు- విశాఖ పట్నం పోర్టు అథారిటీలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఎస్పీవీ సంస్థ నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్--ఏపీ (చీూఎఖూ-ూూ) మధ్య ఈ కీలకమైన అవగాహనా ఒప్పందం జరిగింది.

### రూ.15 వేల కోట్ల పెట్టుబడితో షిప్ యార్డ్

దుగరాజపట్నంలో ఆధునిక గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ నిర్మాణం కోసం వచ్చే 5 ఏళ్లలో ఎండీఎల్ సుమారు రూ.15 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో సుమారు 45,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. షిప్‌బిల్డింగ్‌తో పాటు అనుబంధ పరిశ్రమలు, మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సర్వీసెస్ తదితర రంగాల్లో పెద్దఎత్తున ఉపాధి, పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది.

### ఏడాదికి 12 లక్షల టన్నుల సామర్థ్యం



ప్రతిపాదిత షిప్‌యార్డ్ ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల (1.2 మిలియన్ +ు) నౌకా నిర్మాణ సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది. భవిష్యత్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు కూడా వీలుంది. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, ఇతర భారీ ప్రత్యేక నౌకలను నిర్మించేలా

మిగతా 2లో

## కేంద్ర మంత్రితో
# సీఎం రేవంత్ భేటీ

- ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులపై చర్చ
- తాగునీరు, సాగు విద్యుత్‌పై ముందస్తు చర్యలు
- సన్న బియ్యం రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్న సీఎం
- దక్షిణాది రాష్ట్రాలకు ప్రత్యేక వ్యవసాయ విధానం అవసరం
- వర్షాభావ జిల్లాల కోసం ప్రత్యేక ప్రణాళికలు



తెలంగాణలో పర్యటిస్తున్న కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ భేటీలో.. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, పేదల గృహ నిర్మాణాలపై చర్చ సాగింది. కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన - గ్రామీణ్' (గ్రాహీూ-+) కింద మొదటి విడతగా తెలంగాణకు రెండు లక్షల ఇళ్లను

మిగతాది 2లో

# జన్వాడ ఫామ్‌హౌస్‌పై యజమాని స్పష్టత

- జన్వాడ ఫామ్‌హౌస్ తనదేనని స్పష్టం చేసిన యజమాని ప్రదీప్ రెడ్డి
- కేటీఆర్‌కు కేవలం లీజుకు మాత్రమే ఇచ్చానని వెల్లడి
- ఫామ్‌హౌస్ కు సంబంధించి ఎలాంటి భూ వివాదాలు లేవని స్పష్టీకరణ
- రాజకీయ పార్టీల నేతలు తనిఖీకి రావడం సరికాదని వ్యాఖ్య



చట్టప్రకారం ఏ విచారణకైనా సహకరిస్తానని హామీ

రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైన జన్వాడ ఫామ్‌హౌస్ వివాదంపై దాని యజమాని ప్రదీప్ రెడ్డి స్పందించారు. ఆ ఫామ్‌హౌస్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎలాంటి సంబంధం లేదని, అది తన వ్యక్తిగత ఆస్తి అని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల నేతలు ఫామ్‌హౌస్‌ను సందర్శించాలని యోచిస్తున్నారన్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, "జన్వాడలోని ఫామ్‌హౌస్ భూమి నాది. కేటీఆర్, నేను చిన్ననాటి స్నేహితులం.

## జగన్‌ది 'ఎల్‌నినో' బాధ కాదు..
# పచ్చి 'అబద్ధాల నినో' డ్రామాలి

- ఎల్‌నినో ముప్పును ముందే గుర్తించి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాం

- 'జలధార--జలహారతి'తో 79,826 పనులు పూర్తి.. భూగర్భ జలాలు 0.79 మీటర్లు పెరుగుదల
- 17 లక్షల మంది రైతులు స్వచ్ఛందంగా గ్రావీణా పద్ధతుల వైపు మొగ్గు
- మార్కెట్ ఇంటర్వెన్షన్‌కు కూటమి ప్రభుత్వం రూ.800 కోట్లకు పైగా ఖర్చు
- వైసీపీ హయాంలో రైతులకు చేసిందేమీ లేదు.. కాగితాలపై లెక్కలు చూపి మోసం చేశారు: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, రైతులను, పంటలను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం శాస్త్రీయ దృక్పథంతో సమగ్ర కార్యాచరణ చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతుంటే.. వాస్తవాలను పక్కనపెట్టి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఏమీ చేయలేదని జగన్ చెప్పడం పూర్తిగా అవాస్తవమని మంత్రి స్పష్టం చేశారు. ఎల్‌నినో ముప్పును ముందుగానే అంచనా వేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 2026లోనే 'జలధార' కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారని తెలిపారు. ముందస్తు ప్రణాళికలు, క్షేత్రస్థాయి చర్యల ఫలితంగానే రాష్ట్రంలో భూగర్భ జలాలు 0.79 మీటర్లు పెరిగాయని వెల్లడించారు. 'జలధార--జలహారతి' కార్యక్రమం కింద కూటమి ప్రభుత్వం రూ.3,409.35 కోట్ల వ్యయంతో 79,826 పనులను పూర్తి చేసిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 625 టీఎంసీల భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ముందస్తు చర్యలు లేకపోయి ఉంటే పరిస్థితి మరింత

మిగతాది 2లో

# అంబటి రాంబాబుకు మరో షాక్..

- అంబటికి ఈ నెల 11వ తేదీన ఈడీ నోటీసులు
- విచారణకు హాజరు కావాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్న వైనం
- అయితే ఆ నోటీసులు తనకు అందలేదన్న అంబటి
- దాంతో, నేడు ఫోన్ ద్వారా సమాచారం అందించిన అధికారులు
- ఇప్పటికే అంబటిపై పలు కేసులు నమోదు



ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. తమ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలంటూ ఈ నెల 11వ తేదీనే నోటీసులు పంపినట్టు ఈడీ అధికారులు ఆయనకు నేడు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అయితే తనకు నోటీసులు అందలేదని ఈడీ అధికారులకు అంబటి తెలిపారు. దీంతో, విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలంటూ ఆయనకు అధికారులు స్పష్టం చేశారు. పలు వివాదాస్పద అంశాలు, చట్టపరమైన కేసుల్లో వార్తల్లో నిలిచిన ఆయనకు, ఈడీ నేరుగా సమన్లు జారీ చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.గతంలోనే అంబటి రాంబాబుపై పలు పోలీస్ కేసులు నమోదు కావడంతో పాటు, ఆయన సుమారు

మిగతాది 2లో

# రూ.304.44 కోట్లతో హైవే నిర్మాణం

- వైఎస్సార్ కడప జిల్లాకు రూ.304.44 కోట్లు మంజూరు చేసిన కేంద్రం
- కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియాను కడప బైపాస్‌కు కలుపుతూ కొత్త హైవే
- 5.8 కిలోమీటర్ల పొడవున 4-లేన్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణం
- కడప నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించి, పారిశ్రామిక అభివృద్ధికి దోహదం



ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్ కడప జిల్లా పారిశ్రామిక ప్రగతికి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. జిల్లాలోని కొప్పర్తి పారిశ్రామిక ప్రాంతాన్ని కడప బైపాస్‌కు అనుసంధానించేలా 4-లేన్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి రూ.304.44 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా

మిగతాది 2లో



## సుప్రీంకోర్టుకు వెళ్లను: దానం నాగేందర్
# కీలక ప్రకటన

- అనర్హత వేటుపై హైకోర్టు తీర్పును గౌరవిస్తున్నట్టు తెలిపిన దానం
- సుప్రీంకోర్టుకు వెళ్లే ఉద్దేశం లేదని స్పష్టీకరణ
- ప్రజాక్షేత్రంలో, ఎన్నికల్లోనే పోరాడతానని వెల్లడి
- పోరాటాల ద్వారానే ఈ స్థాయికి వచ్చానన్న దానం నాగేందర్

తనపై అనర్హత వేటు వేస్తూ తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పుపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. ఈ తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించే ఉద్దేశం తనకు లేదని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పును తాను గౌరవిస్తున్నట్టు పేర్కొన్న ఆయన, మీడియా సమావేశంలో తన తదుపరి నిర్ణయాన్ని వెల్లడించారు.

మిగతాది 2లో

# ప్రతిభా కేంద్రాలుగా రెసిడెన్షియల్ స్కూళ్లు

నిమ్మకూరులో ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీ ఏర్పాటుకు ఆమోదం



- 10 రెసిడెన్షియల్ స్కూళ్లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయం
- విద్యార్థులకు ఏఐ స్కిల్స్‌తో పాటు కంప్యూటర్ ల్యాబ్స్ తప్పనిసరి
- సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలను (ఏపీఆర్ఎస్) ప్రతిభావంతులను తయారుచేసే అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ (ఌూ=జుఌూ) 59వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ విద్యావ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే

మిగతాది 2లో

# జగన్‌ది 'ఎల్‌నినో' బాధ కాదు.. పచ్చి 'అబద్ధాల నినో' డ్రామాలి

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఏమీ చేయలేదని జగన్ చెప్పడం పూర్తిగా అవాస్తవమని మంత్రి స్పష్టం చేశారు. ఎల్‌నినో ముప్పును ముందుగానే అంచనా వేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 2026లోనే 'జలధార' కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారని తెలిపారు. ముందస్తు ప్రణాళికలు, క్షేత్రస్థాయి చర్యల ఫలితంగానే రాష్ట్రంలో భూగర్భ జలాలు 0.79 మీటర్లు పెరిగాయని వెల్లడించారు. 'జలధార--జలహారతి' కార్యక్రమం కింద కూటమి ప్రభుత్వం రూ.3,409.35 కోట్ల వ్యయంతో 79,826 పనులను పూర్తి చేసిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 625 టీఎంసీల భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ముందస్తు చర్యలు లేకపోయి ఉంటే పరిస్థితి మరింత క్లిష్టంగా మారేదని పేర్కొన్నారు.

లిగత ప్రభుత్వ బకాయిలను మేమే చెల్లిస్తున్నాం.. పంటల బీమాలో ఏపీ దేశంలోనే ముందంజలి

పంటల బీమా గురించి మాట్లాడే నైతిక అర్హత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లేదని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఖరీఫ్ సీజన్‌లో కేవలం మూడేళ్లు మాత్రమే పంటల బీమా ప్రీమియం చెల్లించి, రెండు సంవత్సరాలు ప్రీమియం చెల్లించకుండా వదిలేశారని, ఐదేళ్లలో రబీకి ఒక్క ఏడాది కూడా ఇన్సూరెన్స్ కట్టలేని జగన్ ఇప్పుడు నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం బకాయిల భారాన్ని ఇప్పుడు కూటమి ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఏర్పడిన ఆర్థిక భారాన్ని భరిస్తూనే రైతులకు పంటల బీమా భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. పంటల బీమాను గాలికి వదిలేశామని విమర్శలు చేస్తున్న జగన్ ముందుగా తన ఐదేళ్ల పాలనలో రైతులకు ఏ మేరకు బీమా రక్షణ కల్పించారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. దేశంలోనే పంటల బీమా నమోదులో ఆంధ్రప్రదేశ్ అత్యధిక శాతం నమోదు సాధించిన రాష్ట్రంగా నిలిచిందని, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బీమా ప్రీమియం నిధులను ముందుగానే ఎస్క్రో ఖాతాలో అందుబాటులో ఉంచామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ముందుచూపుతో తీసుకున్న చర్యల ఫలితంగా తొలిసారిగా సుమారు రూ.16 వేల కోట్ల విలువైన పంటలకు బీమా నమోదు జరిగిందని మంత్రి వెల్లడించారు. రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుంచి ఆర్థిక భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రైతు సంక్షేమంపై చిత్తశుద్ధితో పనిచేస్తున్న తమ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు వైసీపీ తన హయాంలో రైతులకు చేసిన అన్యాయానికి సమాధానం చెప్పాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

**లిఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు శాస్త్రీయంగా పంచసూత్రాల అమలులి**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పరిస్థితిని ముందుగానే అంచనా వేసి ఫిబ్రవరి 2026 నుంచే కూటమి ప్రభుత్వం ముందస్తు కార్యాచరణను ప్రారంభించిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. జూన్--ఆగస్టు కాలంలో సాధారణ వర్షపాతం 350 మి.మీ. కాగా ఇప్పటివరకు 170.9 మి.మీ. మాత్రమే నమోదైందని, రాష్ట్రంలో వర్షపాత లోటు 51.2 శాతంగా ఉండగా దేశవ్యాప్తంగా ఇది సుమారు 13 శాతమేనని వివరించారు. పంట నష్టం జరిగిన తర్వాత స్పందించే విధానానికి భిన్నంగా, శాస్త్రీయ సమాచారం, శాటిలైట్ పర్యవేక్షణ, జలాశయాల నీటి నిల్వలు, నేల తేమ, పంటల పరిస్థితి, విత్తనాలు, సాగు పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతు కేంద్రిత ముందస్తు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ప్రాంతం--రైతు కమతం ఆధారిత వ్యూహం, ౹ావీణూ--ూవవస ౹ావశ్రీశ్రీవ్ఱఅస్త్ర, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక, 'రైతన్న మీ కోసం' ఎల్‌నినో మిటిగేషన్ ప్లాన్, పంటల బీమా ద్వారా ఆర్థిక రక్షణఅనే పంచసూత్రాలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 8,489 రైతు సేవా కేంద్రాల పరిధిలో 1,357 =ాఖలను ఎఅస్త్రష్ట =ఱంనిగా, 2,077 =ాఖలను వీశీంవతీఖ్వ =ఱంనిగా గుర్తించి, ఞ్రా+ూ, శాటిలైట్ సమాచారం, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా రైతు కమతాలను చీశీతీఝశ్రీ, ఋఎష్ట్ర, ూశ్రీవతీ కేటగిరీలుగా విభజించి కమతం వారీగా ప్రత్యేక సలహాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. వర్షాధార ప్రాంతాల్లో ౹ావీణూ, ూవవస ౹ావశ్రీశ్రీవ్ఱఅస్త్రను ప్రోత్సహిస్తూ సుమారు 23 లక్షల మంది రైతులు 25 లక్షల ఎకరాల్లో ఈ విధానాలను అనుసరిస్తున్నారని, ౹ావీణూను +తీవవఅ ఖీశీఎవతీ మీఝఱస్త్రవఎవత్‌తో అనుసంధానించి పశుగ్రాస కొరతను నివారిస్తున్నామని తెలిపారు.

జలాశయాలు, నదీ ప్రవాహాలు, సాగునీటి లభ్యతను అంచనా వేసి అధిక నీరు అవసరమయ్యే వరికి ప్రత్యామ్నాయంగా పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, స్వల్పకాలిక పంటలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 7, 2026న ప్రారంభించిన 'రైతన్న మీ కోసం--జుశ్రీ చీఱశీ వీఱఅస్త్రుఞఱశీఅ౹ాశ్రీఖఅ' ద్వారా 46.86 లక్షల మంది రైతులకు సంబంధించిన 2.75 కోట్ల కమతాలను పరిశీలిస్తూ వ్యవసాయ, రెవెన్యూ, జలవనరులు తదితర శాఖల సమన్వయంతో ప్రతి కమతంలోని పంట, నీటి లభ్యత, నేల తేమ, పంట దశ, ప్రమాద స్థాయిని అంచనా వేసి ఖీఝతీఎవతీ ౹ాఖతీఎవశ్రీ-ూజూవఎఱటఱఎ ూాంజఱంశీతీఎ అందిస్తున్నామని తెలిపారు. అదే విధంగా పంటల బీమాను మరింత విస్తరించి 2025లో 19.5 లక్షలుగా ఉన్న బీమా దరఖాస్తులను 2026లో 35.15 లక్షలకు పెంచామని, బ్యాంకు రుణాలు తీసుకోని చీశీఅ-ూశ్రీఱఅవవ ఖీఝతీఎవతీంను కూడా బీమా పరిధిలోకి తీసుకురావడంతో వారి సంఖ్య 2 లక్షల నుంచి 27.5 లక్షలకు పెరిగిందని, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, పట్టు తదితర అనుబంధ రంగాల్లోనూ నీటి పొదుపు, తేమ సంరక్షణ, పశుగ్రాసం, నీటి కొరత నివారణ, పంట--పశు రక్షణ చర్యలు చేపడుతున్నామని, గత ఏడాది 15,303గా ఉన్న ూాఅఱఝశ్రీ ూాష్ట్రవశ్రీవతీంను ఈ ఏడాది 20,000కు పెంచే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.

# దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్

ఏడాదికి 12 లక్షల టన్నుల సామర్థ్యంలి



ప్రతిపాదిత షిప్‌యార్డ్ ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల (1.2 మిలియన్ +ట) నౌకా నిర్మాణ సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది. భవిష్యత్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు కూడా వీలుంది. ట్యాంకర్లు, బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, ఇతర భారీ ప్రత్యేక నౌకలను నిర్మించేలా ఈ షిప్‌యార్డ్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీని ద్వారా దేశీయ అవసరాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు కూడా నౌకలను నిర్మించే సామర్థ్యం రాష్ట్రానికి అందుబాటులోకి రానుంది.

**దుగరాజపట్నంలో సమగ్ర నౌకా నిర్మాణ క్లస్టర్**

దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్ అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ (౧జుఖీ=) ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి సుమారు రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. దుగరాజపట్నం పోర్టును కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు ఆమోదం తెలిపింది. షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌ను కూడా కేంద్ర ప్రభుత్వ షిప్ బిల్డింగ్ డెవలప్మెంట్ స్కీం కింద అభివృద్ధి చేయనున్నారు. ఈ క్లస్టర్‌కు మాజగాంవ్ డాక్ యార్డ్ లిమిటెడ్ ను యాంకర్ షిప్‌యార్డ్‌గా ఎంపిక చేశారు.

లిజాతీయ షిప్‌బిల్డింగ్ లక్ష్యాలకు అనుగుణంగాలి

భారత్‌ను 2047 నాటికి ప్రపంచంలోని అగ్రశ్రేణి షిప్‌బిల్డింగ్ దేశాల్లో ఒకటిగా నిలబెట్టాలన్న జాతీయ లక్ష్యానికి దుగరాజపట్నం ప్రాజెక్టు దోహదపడనుంది. మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047, కేంద్ర ప్రభుత్వ షిప్ బిల్డింగ్ డెవలప్మెంట్ స్కీం లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఈ ఒప్పంద కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎండీఎల్ సీఎండీ జగ్మోహన్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్‌పర్సన్ జస్మీత్ సింగ్ బింద్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభా కేంద్రాలుగా రెసిడెన్షియల్ స్కూళ్లు

అకడమిక్ ఎక్సలెన్స్‌పై దృష్టి సారించి, ప్రతిభావంతులను తయారు చేసే కేంద్రాలుగా మారాలి" అని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తొలిసారిగా పత్రికా ప్రకటనల ద్వారా అభినందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన వారిలో 27 మంది ఐఏఎస్‌లు, 20 మంది ఐపీఎస్‌లు, 13 మంది ఐఆర్ఎస్‌లు, నలుగురు ఐఎఫ్ఎస్‌లతో పాటు ఎందరో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అధికారులు వివరించగా, మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

**కీలక నిర్ణయాలు ఇవే..**

టెక్నాలజీలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణను తప్పనిసరి చేయాలని, అన్ని స్కూళ్లలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా 10 ఏపీఆర్ విద్యాసంస్థలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇప్పటికే తాడికొండ, కొడిగినహళ్లి పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి.

కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరో 6 రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా సమావేశం ఆమోదముద్ర వేసింది.

**సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతులపై దృష్టి**

సిబ్బంది సంక్షేమానికి సంబంధించి కూడా పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. గెస్ట్ ఫ్యాకల్టీ గౌరవ వేతనాలను ఇతర సొసైటీలతో సమానంగా పెంచడంతో పాటు, పీఈటీలను పీడీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు అంగీకరించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది నియామకాలకు స్టాఫింగ్ ప్యాట్రన్‌కు ఆమోదం తెలిపారు.

అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో శాశ్వత భవనాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, ఆటోమేటెడ్ స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. విద్యార్థుల వైద్య అత్యవసర పరిస్థితుల కోసం లక్ష రూపాయల వరకు ఖర్చు చేసే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రపంచస్థాయి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ ఆదేశించారు.

ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ రంజిత్ బాషా, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి కృష్ణమోహన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబుకు మరో షాక్..

*(మొదటి పేజీ తరువాయి)*

కావడంతో పాటు, ఆయన సుమారు 18 రోజుల పాటు రిమాండ్‌లో కూడా ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే అభియోగంపై తిరుపతి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి విచారణకు రావాలని ఇటీవల నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. వీటికి తోడు ఇప్పుడు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వ్యవహారాల్లో ఈడీ అధికారులు నోటీసులు ఇవ్వడం గమనార్హం. మరోవైపు, అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు రావడంపై వైసీపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే పోలీసులను, కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి తమ నేతలపై కుట్రపూరితంగా కేసులు బనాయిస్తోందని ఆరోపిస్తున్నారు.

# రూ.304.44 కోట్లతో హైవే నిర్మాణం

*(మొదటి పేజీ తరువాయి)*

బైపాస్‌కు అనుసంధానించేలా 4-లేన్ల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి రూ.304.44 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా వివరాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 5.8 కిలోమీటర్ల పొడవున 'యాక్సెస్ కంట్రోల్డ్ హైవే'ను నిర్మించనున్నారు. ఇందులో ఒక ట్రంపెట్ ఇంటర్‌ఛేంజ్, రెండు భారీ వంతెనలు, నాలుగు వెహిక్యులర్ అండర్‌పాస్‌లను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ప్రస్తుతం ఉన్న కడప బైపాస్‌ను కూడా పటిష్ఠమైన షోల్డర్స్‌తో అభివృద్ధి చేయనున్నారు. ఈ చర్యల వల్ల పారిశ్రామిక ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడి, వాహనాల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో అనుసంధానతను బలోపేతం చేయడంలో ఈ రహదారి కీలక పాత్ర పోషించనుంది. అంతేకాకుండా, కడప నగరంలో ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించడానికి ఇది దోహదపడుతుంది. 'ప్రధాని గతిశక్తి' కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రాజెక్ట్, ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుందని కేంద్రం భావిస్తోంది. కొప్పర్తి పారిశ్రామిక హబ్ శరవేగంగా అభివృద్ధి చెందడానికి ఈ కొత్త రహదారి ఒక మైలురాయిగా నిలుస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# సుప్రీంకోర్టుకు వెళ్లను: దానం నాగేందర్ కీలక ప్రకటన

*(మొదటి పేజీ తరువాయి)*

ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ, "ప్రజాక్షేత్రంలోనే, ఎన్నికల్లోనే అన్ని విషయాలు తేల్చుకుంటాం. నాకు ఎన్నికల్లో పోటీ చేయడం కొత్తేమీ కాదు. అనేక పోరాటాల ద్వారానే నేను ఈ స్థాయికి చేరుకున్నాను. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజల మద్దతుతో పోరాడి విజయం సాధిస్తాను" అని ధీమా వ్యక్తం చేశారు. న్యాయపోరాటం కంటే రాజకీయంగానే దీనిని ఎదుర్కోవాలని నిర్ణయించుకున్నట్లు ఆయన పరోక్షంగా సంకేతాలిచ్చారు. గతంలో స్పీకర్ ఇచ్చిన నిర్ణయాన్ని పక్కనపెట్టిన హైకోర్టు, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, నాగేందర్ మాత్రం తన పోరాటాన్ని ప్రజాక్షేత్రానికే పరిమితం చేయాలని నిర్ణయించుకున్నారు.ం

# జన్వాడ ఫామ్‌హౌస్‌పై యజమాని స్పష్టత

*(మొదటి పేజీ తరువాయి)*

ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, "జన్వాడలోని ఫామ్‌హౌస్ భూమి నాది. కేటీఆర్, నేను చిన్ననాటి స్నేహితులం. ఆ ఫామ్‌హౌస్‌ను కేటీఆర్‌కు లీజుకు ఇచ్చాను. అంతకుమించి దీనితో ఆయనకు ఎటువంటి సంబంధం లేదు" అని తెలిపారు. ఆ భూమికి సంబంధించి ఎటువంటి వివాదాలు లేవని, అన్ని పత్రాలు చట్టబద్ధంగా, సక్రమంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వానికి గానీ, సంబంధిత అధికారులకు గానీ ఏవైనా అనుమానాలు ఉంటే, తనకు నోటీసులు జారీ చేసి వివరణ కోరవచ్చని ప్రదీప్ రెడ్డి సూచించారు. చట్టపరమైన ప్రక్రియ ద్వారా అవసరమైన అన్ని పత్రాలను సమర్పించడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అయితే, ప్రైవేట్ ఆస్తి వద్దకు రాజకీయ నేతలు వచ్చి తనిఖీలు చేయడం, దీనిని రాజకీయ వివాదంగా మార్చడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. చట్టప్రకారం జరిగే ఎటువంటి విచారణకైనా తాను పూర్తిగా సహకరిస్తానని ప్రదీప్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కేంద్ర మంత్రితో సీఎం రేవంత్ భేటీ

*(మొదటి పేజీ తరువాయి)*



పేదల గృహ నిర్మాణాలపై చర్చ సాగింది. కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన - గ్రామీణ్' (ాహీూ-+) కింద మొదటి విడతగా తెలంగాణకు రెండు లక్షల ఇళ్లను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన 11.56 లక్షల మంది నిరుపేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించాల్సి ఉందని, గతంలోనే ఇచ్చిన వినతిపత్రం ఆధారంగా మిగిలిన 9.56 లక్షల ఇళ్లను కూడా త్వరగా మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఎల్‌నినో దెబ్బ.. ప్రత్యామ్నాయ ప్రణాళికలు! రాష్ట్రంలో ఎల్‌నినో కారణంగా వర్షపాతం తగ్గడం, ఫలితంగా బోర్లకు డిమాండ్ పెరిగి వ్యవసాయ విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిన తీరును కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. తాగు నీరు, సాగుకు విద్యుత్ కొరత రాకుండా ప్రభుత్వం తీసుకుంటున్న ముందస్తు చర్యలను వివరిస్తూ, కేంద్రం నుంచి తగిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, రాష్ట్రంలో సన్న బియ్యం సాగు చేసే రైతులకు రూ.500 బోనస్ అందిస్తున్నామని, పండించిన బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పేదలకు అందిస్తున్నామని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన 250 ఎకరాల కూరగాయలు, పండ్ల మార్కెట్ గురించి ప్రస్తావిస్తూ.. పంటల మార్పిడికి రైతులను ప్రోత్సహించేందుకు కేంద్రం మద్దతు నిలవాలని కోరారు.దక్షిణాది పరిస్థితులకు తగ్గట్టుగా ప్రత్యేక వ్యవసాయ విధానం! అనంతరం విలేకరులతో మాట్లాడిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.. ఢిల్లీలో కూర్చుని దేశం మొత్తానికి ఒకే వ్యవసాయ విధానాన్ని రూపొందించలేమని, ప్రాంతీయ వాతావరణం, మృత్తికలకు అనుగుణంగా ప్రణాళికలు అవసరమని స్పష్టం చేశారు. అందుకే దక్షిణాది రాష్ట్రాల కోసం ప్రత్యేకంగా హైదరాబాద్‌లో ప్రాంతీయ వ్యవసాయ సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావం దక్షిణాదిలోనే ఎక్కువగా ఉందని, వర్షాభావ జిల్లాల కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రబీ సీజన్ కోసం విత్తనాలు, సేంద్రీయ వ్యవసాయం, నకిలీ పురుగుమందుల కట్టడి, నూనె గింజలు, ఆయిల్ పామ్ సాగు పెంపుపై కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ముందుకు సాగుతాయని స్పష్టం చేశారు.

# తుళు భాషపై కీలక నిర్ణయం.. బీజేపీకి డీకే శివకుమార్ ప్రభుత్వం షాక్!

**కర్ణాటకలో తుళుకు రెండో అధికార భాషా హోదా**

**మంగళూరులో తొలిసారి భేటీ అయిన రాష్ట్ర కేబినెట్**

**తుళు ప్రజల దశాబ్దాల నాటి డిమాండ్‌కు ఆమోదం**

**బీజేపీ హామీని నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**దక్షిణ కన్నడ జిల్లా పేరు మార్పునకు గ్రీన్ సిగ్నల్**

కర్ణాటక తీర ప్రాంత ప్రజల దశాబ్దాల కల సాకారమైంది. డీకే శివకుమార్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, తుళు భాషకు రాష్ట్ర రెండో అదనపు అధికారిక భాష హోదా కల్పిస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. మంగళూరులో తొలిసారిగా నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు అధికారికంగా ఆమోదముద్ర వేశారు. తీరప్రాంత కర్ణాటకలోని దక్షిణ కన్నడ, ఉడిపి జిల్లాల్లో తుళు భాషకు విశేషమైన సాంస్కృతిక ప్రాధాన్యత ఉన్నప్పటికీ, అధికారిక గుర్తింపు కోసం దశాబ్దాలుగా నిరీక్షణ కొనసాగింది. రాజకీయంగా బీజేపీకి కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతంలో, గతంలో ఆ పార్టీ ప్రభుత్వాలు సైతం తుళు భాషకు అధికార హోదా కల్పిస్తామని హామీ ఇచ్చాయి. ముఖ్యంగా 2008లో అప్పటి ముఖ్యమంత్రి బి.ఎస్. యడ్యూరప్ప ఇచ్చిన హామీ కార్యరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్



ప్రభుత్వం అనూహ్యంగా ఈ హామీని నెరవేర్చడం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ, "గత ప్రభుత్వాలు ఈ నిర్ణయాన్ని ఎందుకు తీసుకోలేదనే విషయాన్ని నేను ప్రశ్నించను. మాకు ఒక స్పష్టమైన నిబద్ధత ఉంది. మేము భావోద్వేగాలతో రాజకీయం చేయం, ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తాం" అని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మరికొన్ని కీలక నిర్ణయాలకు కూడా పచ్చజెండా ఊపారు. దక్షిణ కన్నడ జిల్లా పేరును 'మంగళూరు' జిల్లాగా మార్చేందుకు ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు, తీరప్రాంత, మల్నాడు ప్రాంతాల కోసం ప్రత్యేక పర్యాటక విధానాన్ని ప్రకటించారు. అలాగే మంగళూరు ఫిషరీస్ కళాశాలను "ఫిషరీస్, మెరైన్ అండ్ బ్లూ ఎకానమీ యూనివర్సిటీ"గా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. మొత్తంగా రూ. 32,611 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## శ్రీ కామేశ్వరి అమ్మవారి పట్టుచీరలు సమర్పణ

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి



మహోత్సవాలలో శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారి అలంకారానికి పట్టు వస్త్రాలను సమర్పించారు. శుక్రవారం హైదరాబాదుకు చెందిన వారణాసి రామ్మోహన్ రావు విజయలక్ష్మి దంపతుల అల్లుడు, కూతురు ప్రెక్కి శ్రీనివాస సుధాకర్, మీనాక్షి సుబ్బలక్ష్మి రాధ లు పది పట్టు చీరలను ఛైర్మన్ నరాల చంద్ర మౌలిశ్వర్ రెడ్డికి అందజేశారు. గత 15 సంవత్సరాలుగా ప్రతి ఏడాది ఈ పట్టు వస్త్రాలను సమర్పిస్తున్నారు.దాతలను ఆలయ వేద పంతుల రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు చోట్ల నిమజ్జనానికి ఏర్పాట్లు

### -కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు


పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగర గణేషుల నిమజ్జనానికి రెండు చోట్ల



ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు తమకు అనుకూలమైన చోట నిమజ్జనం చేసుకోవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం ఆయన వినాయక ఘాట్, నన్నూరు టోల్‌గేట్ సమీపంలోని హంద్రీ నది వద్ద ఏర్పాటు చేస్తున్న ఘాట్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సుంకేసుల జలాశయం అడుగంటడంతో నిమజ్జనానికి నీటి కొరత ఏర్పడిన విషయం ప్రజలందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. అయితే భక్తుల మనోభావాలు, విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, కేసీ కెనాల్ వినాయక ఘాట్ వద్ద అశోక్ నగర్ పంప్ హౌస్‌లో శుద్ధి ప్రక్రియలో భాగంగా వెలువడే వాష్ వాటర్‌ను కేసీ కెనాల్ వినాయక ఘాట్‌కు తరలించి, 600 మీటర్ల మేర నీటిని నిల్వ చేసుకునేలా అడ్డుకట్టలు నిర్మించినట్లు తెలిపారు. నీటి ప్రవాహం లేని దృష్ట్యా ప్రత్యామ్నాయంగా నన్నూరు టోల్‌గేట్ వద్ద హంద్రీ నదిలో నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు వారి వారి అభీష్టం మేరకు ఎక్కడైనా నిమజ్జనం చేసుకోవచ్చని, రెండు చోట్ల నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ నరేష్, శ్రీనివాసన్, తదితరులు పాల్గొన్నారు.

## చెంచులక్ష్మి గూడెంను డిఎఫ్ఓ సందర్శన

మహానంది, పల్లె వెలుగు మహానంది సమీపంలోని తెలుగు గంగ ప్రధాన కాలువ బ్రెల



బ్రిడ్జి వద్ద ఉన్న చెంచులక్ష్మి గిరిజనగుడాన్ని నంద్యాల డిఎఫ్ఓ చైతన్యకుమార్ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం ఆయన తమ సిబ్బందితో కలిసి గూడెంను సందర్శించి గిరిజనులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములను పరిశీలించారు. గూడెంలో మౌలిక వసతులను కల్పించాలని ఇటీవల గూడెం ప్రజలు వారి అధ్యక్షులు చలం చలం శ్రీనివాసులతో కలిసి ఒక రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని దాని పరిశీలనకై ఆయన గూడెం సందర్శించారు. గూడెం అధ్యక్షులు వారి స్థితిగతులను వారి జీవన శైలిని వివరిస్తూ మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్చిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రేంజర్ మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాధునికి చిన్నారుల వీడ్కోలు



మహానంది, పల్లె వెలుగు మహానంది మండల తిమ్మాపురం గ్రామం దళిత కాలనీలో నిమజ్జనం సందర్భంగా బాల భక్తులు గణనాధునికి వీడ్కోలు పలికారు.ఐదు రోజులు మండపంలో నిత్య పూజలు అందుకున్న వినాయకుడు శుక్రవారం గంగమ్మతల్లి ఒడికి చేర్చారు. విగ్రహ దాత గద్వాల సుధా మనోహర్, సంధ్య దంపతులకు కాలనీ నిర్వాహకులు మచిలీ పోగు రామకృష్ణ బృందం కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా ముగిసిన కలెక్టరేట్ లో పరిపాలన

# గణపతి ఉత్సవాలు.

**నంద్యాల జిల్లా ప్రగతి, ప్రజల సంక్షేమం కోసం పరిపాలన గణపతికి ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కలెక్టర్.**
**ఉత్సాహంగా డమ్ము కొట్టి పరిపాలన వినాయక నిమజ్జన కార్యక్రమశీను ప్రారంభించిన జిల్లా కలెక్టర్.**









పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో . జిల్లా పరిపాలనా భవనం (కలెక్టరేట్) ఆవరణలో గత ఐదు రోజులుగా నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు శోభాయమానంగా ముగిశాయి. ఐదవ రోజు పాటు కలెక్టరేట్ ఆవరణలో ప్రతిష్టించిన పరిపాలన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియాంక తో కలసి జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు, అధికారులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో నంద్యాల జిల్లా అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజల సంక్షేమం, జిల్లాలో సుపరిపాలన మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.

జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రభుత్వ పాలనా విభాగాలు సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పరిపాలన వినాయకుడినీ ప్రార్థించినట్లు తెలిపారు. జిల్లాలో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందాలని, పరిశ్రమల రంగం పురోగమించాలని, యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రాచీన ఆలయాలు, చారిత్రక మరియు పర్యాటక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందాలని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, పర్యాటకులు పెద్ద సంఖ్యలో జిల్లాకు తరలివచ్చి ఆయా ప్రాంతాలను సందర్శించేలా పర్యాటక రంగం అభివృద్ధి చెందాలని తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో ప్రతిష్టించిన పరిపాలన గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేసిన అనంతరం, నంద్యాల పట్టణంలోని చిన్న చెరువు ఘాట్ వద్ద నిర్వహించే వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి శోభాయాత్రగా తరలించనున్నట్లు తెలిపారు.

వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య, విద్యుత్, అగ్నిమాపక తదితర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ సమైక్యంగా, భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా నిమజ్జన మహోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ ఏవో సుబాకర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులను కలుపుకొని ఎమ్మార్వో నాగమణి కి వినతి పత్రం అందజేత

**☛బేతంచెర్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి : రైతు సంఘం డిమాండ్**

బేతంచెర్ల పల్లె వెలుగు సెప్టెంబర్ 18: బేతంచెర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు ఖరీఫ్ సీజన్ లో కంది, కొర్ర, సజ్జ, మొక్కజొన్న, ఆముదం, పత్తి, సోయాబీన్ తదితర పంటలను జూన్, జూలై నెలల్లో కురిసిన అరకొర వర్షాలతో విత్తనాలు వేసి సాగు చేశారు.

ఎల్-నినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వర్షాలు రాక వేసిన పంటలు మూరెడు, జానెడు మాత్రమే పెరిగి ఎండిపోయాయి.ఎండాకాలాన్ని తలపించే విధంగా ఎండలు ఉండటం వల్ల పంటలన్నీ వాడిపోయిఎండిపోయాయి.ఎరువులు, విత్తనాలు అప్పు చేసి కొని సాగు చేస్తే కళ్లెదుటే పంటలు ఎండిపోవడం చూసి రైతులు దిగులు చెందుతున్నారు. సాగుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.అందుకొరకై బేతంచెర్ల మండలాన్ని




కరువు మండలంగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు బేతంచెర్ల తహసీల్దార్ నాగమణికి వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు తెలియజేస్తూ కరువుపై నివేదిక ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు, మండల కార్యదర్శి పి. రామమోహన్, అధ్యక్షులు సి. మద్దిలేటి స్వామి, బి. సంజీవ నాయుడు, ఆలకుంట్ల మధు, నాగేశ్వరరావు మరియు రైతులు సురేష్, గోపాల్,తాతయ్య, లింగమూర్తి, ఎల్లకేశయులు, శివగంగన్న పాల్గొన్నారు.

## అర్హులైన వీఆర్ఏలను వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలి

**వీఆర్ఏల దీక్షకు రైతు సంఘం సంఘీభావం**

బేతంచెర్ల, పల్లె వెలుగు సెప్టెంబర్ 18: అర్హత



కలిగిన వీఆర్ఏలను వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలని వీఆర్ఏల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, మనోహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమంలో భాగంగా టెంట్ వేసుకుని నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ దీక్షకు ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు, బేతంచెర్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు చల్లా మద్దిలేటి, పి.రామమోహన్ మరియు రైతు సంఘం సభ్యులు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటూ, రాత్రి పగలు తేడా లేకుండా రెవెన్యూ శాఖకు, ప్రజలకు అహర్నిశలు విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏల సమస్యలను పరిష్కరించకపోవడం రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడమేనన్నారు.వీఆర్ఏలు పదవీ విరమణ పొందిన తర్వాత ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించకపోవడం సరైంది కాదన్నారు. వన్ టైం సెటిల్మెంట్ కింద వీఆర్వోలుగా పదోన్నతి కల్పించి, వాచ్ మెన్, అటెండర్, కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులను వీఆర్ఏలకు వర్తింపజేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా స్పందించి గ్రామ సహాయకుల (వీఆర్ఏ) సమస్యలను పరిష్కరించకపోతే అన్ని ప్రజా సంఘాలను, కార్మిక సంఘాలను కలుపుకుని ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు మహేశ్వరమ్మ, నాగలక్ష్మి, రామయ్య, లక్ష్మీమోహన్, ఎల్లమ్మ, శివమ్మ, మద్దిలేటి, ఆలీంబాషా మరియు రైతు సంఘం నాయకులు శివగంగన్న, లింగమూర్తి, తాతయ్య, అనిల్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా యువజన ఉత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటాలి.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా యువజన ఉత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా యువజన సంక్షేమ శాఖ--సెట్కూరు ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న నంద్యాల జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ యువత తమ ప్రతిమను ప్రదర్శించడానికి యువజన ఉత్సవాలు అద్భుత వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖాధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నెల 30 న యస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, నంద్యాల లో జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు ఐదు విభాగాల్లో నిర్వహించబడతాయని.... వీటిలో 1) జానపద నృత్యం (గ్రూప్), 2) జానపద గీతం (గ్రూప్), 3) నాటక్ నుక్కడ్ , 4) పెయింటింగ్ 5) కవితా రచన ఉన్నాయని సెట్కూరు సీఈఓ డా కె. వేణుగోపాల్ తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన వారు జాతీయ స్థాయికి ఎంపికవుతారని తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, మరియు పాల్గొన్న కళాకారులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు అందజేయబడతాయన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన యువతీ యువకులు తమ పేరు లేదా బృందం పేరును వెబ్ లింక్ హ్ట్ట్‌ప్స్://ఎర్.శ్రీఎ/అన్శ్రీనఎట26 ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోలేని వారు సెప్టెంబర్ 30న ఉదయం 8.30 గంటలలోపు నేరుగా కళాశాలలో వచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు మొబైల్ నంబర్లు 92922 07601 లను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి సునీల్ సక్సెనా, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సోమ శివా రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్ నాయక్, జిల్లా క్రీడల అధికారి రాజు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మై భారత్ జిల్లా యువజన అధికారి ఐజయ్య, యస్.వి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ రెడ్డి ప్రిన్సిపాల్ హరిప్రసాద్ రెడ్డి , సెట్కూరు పర్యవేక్షణ అధికారి శ్యామల పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న వినాయకుడికి ఘనంగా పూజా కార్యక్రమాలు.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల జిల్లా



పోలీస్ కార్యాలయంలో ప్రతిష్ఠించిన శ్రీ వినాయకుడికి ఐదు రోజుల పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నేడు జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, వినాయకుడి నిమజ్జన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది భక్తిశ్రద్ధలతో వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు.

ఐదు రోజుల పాటు ఎలాంటి అవాంతరాలు లేకుండా వినాయక చవితి వేడుకలు ప్రశాంత



వాతావరణంలో కొనసాగేందుకు సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.

వినాయక నిమజ్జన కార్యక్రమం కూడా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా పోలీస్ శాఖ తరపున తగిన ఏర్పాట్లు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్ ఖాదర్ భాషా , ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ చిన్ని కృష్ణ , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి , పరిపాలన విభాగం అధికారి వీరన్న , ఇన్స్పెక్టర్లు మల్లికార్జున గుప్తా, అశోక్ కుమార్, బాబు, సురేష్, పోలీసు పాల్గొన్నారు.

# యువత భవితకు ప్రభుత్వం అండ

ఎంపీ డాక్టర్ శబరి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 18 : యువత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ శబరి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్లపల్లి గ్రామానికి సమీపంలో ఉన్న ప్రభాత్ కళాశాలలో యువత భవిష్యత్తుకు భరోసా అన్న కార్యక్రమానికి ఎంపీ శబరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శబరికి ప్రభాత్ కళాశాల చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ సి బ్బంది ఏ కోడూరు తెలుగుదేశం నాయకుడు వడ్డు మధుసూదన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీ డాక్టర్ శబరి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో యువకులకు వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి వారిని మోసం చేశారని విమర్శించారు. యువకులు ఉద్యోగం పొందడమే లక్ష్యంగా పెట్టుకోకుండా నైపుణ్యాలను పెంపొందించుకొని స్వ యం ఉపాధి అవకాశాలను పోటీ పడాలని అన్నారు. ఉపాధి అవకాశాలలో తాము ఎదగడంతో పాటు మరో కొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి యువత ఎదగాలని ఆకాంక్షించారు. ఇతర దేశాలకు వెళ్లి అక్కడ స్థిరపడకుండా సొంత దేశాలలోనే అవకాశాలను సృష్టించుకుని అభివృద్ధిలో యువకులు భాగస్వాములు కావాలని ఎంపీ డాక్టర్ శబరి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో స్థిరమైన పరిపాలన కొనసాగితే యువకుల భవిష్యత్తుకు మరిన్ని అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు





అన్ని విధాలుగా సహకారం ఇస్తుందని ఆమె పేర్కొన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే ఉన్నత స్థాయికి ఎదగడంతోపాటు నాయకత్వ బాధ్యతలు చేపట్టే స్థాయికి యువత చేరుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ కల్పించాలి..

పాణ్యం సెప్టెంబర్ 18 పల్లె వెలుగు : పాణ్యం రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్



కల్పించాలని కోరుతూ నంద్యాల ఎంపీ డా. బైరెడ్డి శబరికి ఎన్ఎస్ యుఐ,ఆల్ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు,ప్రతాప్, వెంకటాద్రి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యువత భవిత భరోసా కార్యక్రమానికి హాజరైన ఎంపీకి పాణ్యం రైల్వే స్టేషన్‌లో ఎక్స్ప్రెస్ రైళ్ల హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ముఖ్యమైన రైళ్లు పాణ్యంలో ఆగకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు,వ్యాపారులు, వృద్ధులు,మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అత్యవసర పనులపై నంద్యాల, కర్నూలు తదితర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు రైళ్లు ఎక్కడానికి ఇతర స్టేషన్లకు వెళ్లాల్సి వస్తోందని,దీంతో అదనపు ప్రయాణ ఖర్చులు,సమయం వృథా, రవాణా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.పాణ్యం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రైల్వే రవాణా కీలకమైనప్పటికీ, అవసరమైన రైళ్లకు హాల్ట్ లేకపోవడం వల్ల రైల్వే సౌకర్యం పూర్తిస్థాయిలో అందడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు.ప్రయాణికుల ఇబ్బందులను సానుకూలంగా పరిశీలించిన ఎంపీ డా. బైరెడ్డి శబరి పాణ్యం రైల్వే స్టేషన్‌లో రైళ్ల హాల్ట్ కల్పించేలా చర్యలు తీసుకోవడంతో పాటు కేంద్ర రైల్వే మంత్రితో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

# నల్లమల ఘాట్లో లారీని ఢీకొన్న బొలెరో





మహానంది, పల్లె వెలుగు మహానంది మండల పరిధిలోని నల్లమల ఘాట్ రోడ్డు చలమ సమీపంలో లారీని బొలెరో వాహనం ఢీకొంది. గురువారం రాత్రి కర్నూలు నుంచి సిఎస్ పురానికి భారత్ గ్యాస్ లోడుతో వెళ్తుంది. ఇదే క్రమంలో గిద్దలూరు నుంచి వస్తున్న బొలెరో వాహనం సూచిక బోర్డు, ప్రహరీ గోడను ఢీకొని లారీని ఢీకొందని ప్రయాణికులు తెలిపారు. ఈ ప్రమాదంలో బొలెరో వాహన డ్రైవర్ కి స్వల్ప గాయాలయ్యాయి అన్నారు. గాయాలైన వ్యక్తిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ ప్రమాదంపై మహానంది పోలీసులు విచారణ చేపట్టారు.

# ఐదు రోజుల పూజల అనంతరం ఘనంగా గణనాథుడి నిమజ్జనం..

పాణ్యం సెప్టెంబర్ 18 పల్లె వెలుగు : మండల కేంద్రంలో ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో



పూజలు అందుకున్న గణనాథుడికి నిర్వాహకులు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు,లడ్డూ వేలం, హారతుల అనంతరం గణేశుడి విగ్రహాన్ని భక్తుల నినాదాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు.నిమజ్జన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "గణపతి బప్పా మోరియా" అంటూ నినాదాలతో సందడి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. అధికారుల పర్యవేక్షణలో గణేశ్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# మహానంది మండలంలో గణనాథులకు వీడ్కోలు

శ్రీనగరంలో పోటాపోటీగా వినాయకుడి లడ్డూ వేలం పాటలు..!



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని శ్రీనగరం, అబ్బిపురం, తిమ్మాపురం, మహానంది గ్రామాల్లో వినాయక నిమజ్జనం ఘనంగా జరిగాయి.ఐదు రోజులు మండపాల్లో నిత్య పూజలు అందుకున్న వినాయకులు గంగమ్మతల్లి ఒడికి చేరారు.వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడికి నైవేద్యంగా సమర్పించిన లడ్డూలను దక్కించుకోవడానికి భక్తులు పోటీపడుతున్నారు. పల్లెలు..పట్టణం అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతంలో లడ్డూలను దక్కించుకునేందుకు భక్తులు హుషారుగా పాల్గొంటున్నారు. శుక్రవారం మహానంది మండలం శ్రీనగరం గ్రామంలో గణపయ్యకి నైవేద్యంగా సమర్పించిన లడ్డూను నడిపి హుస్సేన్ రూ. 51వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో కోలాహల వాతావరణం నెలకొంది. వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మహానంది ఎస్ఐఎన్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మహానందీశ్వరుని సేవలో ప్రముఖుల పూజలు

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో గణేష్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు చలసాని





ఆంజనేయులు, నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి పూజలు నిర్వహించారు. శుక్రవారం వీరికి పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం అధికారులు శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి జ్ఞాపికలు అందజేయగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట రాష్ట్ర కమిటీ గౌరవాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత మహిళ అదృశ్యం కేసు నమోదు




దొర్నిపాడు సెప్టెంబర్ 18 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామానికి చెందిన వివాహిత మహిళమాలే జీవమ్మవయసు(29)సంవత్సరాలుఅనే మహిళ 16వ తేదీ సాయంత్రంనుండికనబడుటలేదని తల్లి లైసెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు,ద

## పెన్షన్ దరఖాస్తుల గడువు మరో వారం పొడిగించాలి



హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 18 పెన్షన్ దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మరో వారం రోజుల గడువు పొడిగించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె. గిరి డిమాండ్ చేశారు. శుక్రవారం హోళగుంద మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు పలువురు లబ్ధిదారులు ప్రయత్నిస్తున్నప్పటికీ సాంకేతిక సమస్యల కారణంగా దరఖాస్తులు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. దీంతో అర్హులైన అనేక మంది లబ్ధిదారులు నష్టపోయే అవకాశం ఉందని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గడువును మరో వారం రోజులు పొడిగించాలని కోరారు.

అలాగే అధికారంలోకి రాకముందు బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీల పెన్షన్‌కు 60 ఏళ్ల వయోపరిమితి విధించడం సరికాదని ఎస్.కె. గిరి విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను నిరాశకు గురిచేస్తోందని ఆరోపించారు.చంద్రబాబు నాయుడు, లోకేశ్, పవన్ కళ్యాణ్ అధికారంలో కాలం గడుపుతున్నారని, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన సమాధానం చెబుతారని ఎస్.కె. గిరి అన్నారు.

## 3 వ రోజుకు చేరుకున్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమ్మె.

రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల సమ్మె 3 రోజు చేరుకున్నట్లు వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు హుస్సేన్ భాష శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ వీఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్16 తేదీ నుంచి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట 70 మంది వీఆర్ఏ లతో కలిసి సహాయ నిరాకరణ ఉద్యమ దీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం దృష్టికి డిమాండ్ల పరిష్కారం కోసం నేటికి మూడవరోజు చేరుకున్న దీక్షలో వీఆర్ఏల వేతనాలు అమలు చేయాలని, నామినీ గా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలని అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని మోకాళ్లపై నిరసన తెలిపామన్నారు . ప్రభుత్వం వెంటనే డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షాన సమ్మె ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.



# శ్రీ గజానన్ మహారాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం.

**ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల



పట్టణంలోని బైర్మల్ వీధి (ఆంధ్ర బ్యాంక్ ఎదురుగా) వెలసిన శ్రీ గజానన్ మహారాజ్ యూత్ అసోసియేషన్ 14వ వార్షికోత్సవం మరియు వినాయక చవితి వేడుకల సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు



మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గణపతి ఉత్సవాలను పురస్కరించుకుని కమిటీ సభ్యులు ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించడంతో పాటు అన్నదానం చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు . విఘ్నేశ్వరుని కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పట్టణ పరిసర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బాబు లాల్ సింగ్, కుమార్, శివ రెడ్డి, గోవింద నాయుడు, అనుపూరి ఈశ్వర్, శేఖన్న, పవన్, చైతన్య, వంశీ, సన్నీ , పూజిత, మనవిత , పావని, శంకర్, నాగరాజు , లీల స్థానిక ప్రముఖులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# త్రాగునీటికే ప్రాధాన్యత... ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

రుద్రవరం. పల్లె వెలుగు : త్రాగునీటి అవసరాలకే



ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండమాయపల్లి చిన్న రాజు చెరువు, డి కొట్టాల చెరువులో నిల్వ చేరిన నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెరువులో పూజలు చేశారు. అనంతరము ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటల కంటే తాగునీటికే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. మనుషులకు, పశువులకు తాగునీరు అందించిన తర్వాతే పంటలకు నీరిచ్చే




అవకాశం ఉంటుందని, ఇప్పటికే మినుము, వరి సాగు చేసిన రైతులు వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వచ్చే ఏడాది జూన్ వరకు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు కేసీ కెనాల్, తెలుగుగంగ కాలువల ద్వారా చెరువులు, కుంటలను నింపుతున్నామని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్, అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో గత రెండేళ్లుగా రైతులు బ్రహ్మాండంగా పంటలు పండించుకున్నారని, ఈసారి వర్షాలు తక్కువగా కురిసినా ప్రభుత్వం రైతులను, ప్రజలను అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగంగ ప్రాజెక్టు చైర్మన్ సంజీవ్ కుమార్ రెడ్డి, తెలుగు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీకృష్ణ, టిడిపి నాయకులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, జంగా పెద్ద పుల్లారెడ్డి, ఢీ.కొట్టాల వెంకట కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, ఎర్రం ప్రతాపరెడ్డి, అల్లడి చంద్రశేఖర్, బండారు బాలరాజు, పేరూరు రామనాథరెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి చిన్న నరసింహులు, మజ్జిగ చంద్ర పలువురు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం.

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 18 రాష్ట్ర



పార్టీ ఆదేశాల మేరకు , కర్నూలు జిల్లా ఇంచార్జసంధి రెడ్డి శ్రీనివాసులు సూచనల మేరకు, కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమతోట రామకృష్ణ ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో మరియు పట్టణ బిజెపి నాయకులు మాల దాసరి కేశవ్ ఎస్ఎంటి కాలనీ నాగప్ప కట్ట వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు ఒక మొక్కను నాటడం వల్ల జీవరాశులకు మనం ప్రాణం పోసిన వాళ్ళం అవుతాము. మనం పర్యావరణ




సమతుల్యతను దెబ్బతీయడం వల్ల ఈ సంవత్సరం ఎలినో ప్రభావంతో వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి పర్యావరణ పరిరక్షణ -- ప్రతి ఒక్కరి బాధ్యత,మొక్క నాటుదాం,భవిష్యత్ తరాలకు పచ్చని భవిష్యత్తును అందిద్దాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ తోగోట నరసింహులు, కర్నూలు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బిఎల్ నారాయణ, బిజెపి సీనియర్ నాయకులు మల్లన్న, ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, గాజుల సురేంద్ర, కల్లేలు శివ, జంబన్న, వీరాంజనేయులు బిజెపి యువ నాయకులు, వాల్మీకి దండు వీరేష్ బిజెపి కార్యకర్తలు శివ,తిమ్మప్ప పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు

**-ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బందోబస్తు**



,ఆళ్లగడ్డ: ప్రతినిధి సెప్టెంబర్ 18 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలో గణేష్ నిమజ్జన వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణంలోని వినాయక మండపాల్లో కొలువుంచిన వినాయక విగ్రహాలను ఐదు రోజుల ప్రత్యేక పూజల అనంతరం శుక్రవారం సాయంత్రం టిబి రోడ్, నాలుగు రోడ్ల కూడలి, వేర్ హౌస్ గోడౌన్ మీదుగా కాచింతల క్షేత్రానికి తరలించి సమీపంలోని కుంటలో నిమజ్జనం చేశారు. ఊరేగింపులో దారి పొడవున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కేరళ యువకులు డప్పులు కొడుతూ నృత్యం చేశారు. ఈ ఏడాది కోలాటం, చెక్కభజన తదితర సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్ద పీట వేశారు. ఆళ్లగడ్డ డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణ సిఐ నాగరాజారావు సిబ్బంది నిమజ్జనం సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కమిషనర్ కిషోర్, విద్యుత్ ఏయి శివశంకర్ నిమజ్జనం సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నారు.



# ఎంపీ ల్యాడ్స్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రయోజనం అందించాలి.

**పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి గడువులోగా పూర్తి చేయాలి.**
**నిధుల సద్వినియోగంతో అవసరమైన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం.**






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఎంపీ ల్యాడ్స్ నిధులతో మంజూరైన అభివృద్ధి పనులను నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, మంజూరైన ప్రతిపాదనలు, పనుల ప్రస్తుత స్థితిగతులు, పెండింగ్ పనులు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంపీ ల్యాడ్స్ కింద మంజూరైన పనుల అమలులో అనవసర జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. పెండింగ్ పనుల వివరాల కోసం ప్రజాప్రతినిధులు, ప్రజలు వారాల తరబడి వేచి ఉండే పరిస్థితి ఉండకూడదన్నారు. పనులు చేపట్టడంలో స్థానిక సమస్యలు, ఇతర కారణాలతో జాప్యం జరుగుతున్నట్లయితే వాటిని అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కాంట్రాక్టర్లు లేదా సంబంధిత ఏజెన్సీలు పనులు చేపట్టడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే కారణాలను స్పష్టంగా గుర్తించి, అవసరమైన నోటీసులు జారీ చేయాలని సూచించారు. నిర్ణీత వ్యవధిలో పనులు ప్రారంభించని లేదా పూర్తి చేయని పనులను నిబంధనల మేరకు రద్దు చేసి, ప్రజలకు అత్యవసరంగా అవసరమైన ఇతర అభివృద్ధి పనులకు నిధులను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### పెండింగ్ వంతెనల పనులపై ప్రత్యేక దృష్టి

ముచ్చుమర్రి ప్రాంతంలో మధ్యలో నిలిచిపోయిన వంతెన పనులపై సమీక్షిస్తూ, బిల్లుల చెల్లింపులు తదితర సమస్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కరించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ బైరెడ్డి శబరి సూచించారు. నంద్యాల పట్టణంలోని బీసీ హాస్టల్ భవనాలకు అవసరమైన కొత్త అంచనాలు సిద్ధం చేసి పనులు చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన గార్బేజ్ కలెక్షన్ వాహనాలు, ట్రాక్టర్లు తదితర వాహనాల కొనుగోలుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని తెలిపారు.

### ఎంపీ ల్యాడ్స్ కింద రూ.14.70 కోట్లతో 197 అభివృద్ధి పనులు - కలెక్టర్ రాజకుమారి

ఎంపీ ల్యాడ్స్ నిధుల కింద గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నుంచి సంవత్సరానికి రూ.490 లక్షల చొప్పున మొత్తం రూ.14.70 కోట్లు నిధులు మంజూరైనట్లు జిల్లా కలెక్టర్ జి రాజ కుమారి వివరించారు. ఇప్పటివరకు 197 పనులను సిఫార్సు చేయగా, 196 పనులకు మంజూరు లభించిందన్నారు. మిగిలిన ఒక పనికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ నుంచి ఫీజిబిలిటీ నివేదిక అందిన అనంతరం మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంజూరైన పనుల్లో 20 పనులు ఎస్సీ ప్రాంతాల్లో, 6 పనులు ఎస్టీ ప్రాంతాల్లో, 170 పనులు ఇతర ప్రాంతాల్లో చేపట్టినట్లు వివరించారు. మంజూరైన 196 పనుల్లో ఇప్పటివరకు 113 పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. పనుల అమలులో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా 48, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా 58, పంచాయతీరాజ్ పీఐయూ ద్వారా 59, నంద్యాల మున్సిపాలిటీ ద్వారా 2, కోవెలకుంట్ల మున్సిపల్ కమిషనర్ పరిధిలో 6 పనులు చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు.


ఎంపీ ల్యాడ్స్ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు పెండింగ్ పనుల కారణాలను గుర్తించి పరిష్కరించాలన్నారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తయి, సంతృప్తికర ధ్రువీకరణ పత్రం అందిన అనంతరమే నిధుల చెల్లింపులు జరుగుతాయని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో సిపిఓ ప్రకాష్ పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ శ్రీనివాసులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆఖరి సర్వసభ్య సమావేశంలో

## ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు ఘన సన్మానం

**-సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం,**
**-నందవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని తీర్మానం,**
**-ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి,**





నందవరం, పల్లె వెలుగు సెప్టెంబర్ 18 నందవరం మండల పరిషత్ ఆఖరి సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.

నందవరం మండలంలోని వివిధ సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నందవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని తీర్మానం చేశారు. కరువు ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, ప్రజలకు ప్రభుత్వం అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై,పుల్లయ్య, డిటి శశిధర్, సందీప్ కృష్ణమూర్తి పంచాయతీ సెక్రటరీలు ఎంపీటీసీలు జడ్పిటిసి నిఖిల్ చక్రవర్తి, కేఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి, శివప్ప గౌడు, విరుపాక్షి రెడ్డి, పేట శ్రీనివాసులు రెడ్డి, వెంకటేష్ రెడ్డి, నజీర్ ,చాంద్ భాష, తదితరులు పాల్గొన్నారు

# యువత భవితకు భరోసా..

**వడ్డు మధుసూదన్ రెడ్డి సేవలను అభినందించిన ఎంపీ డాక్టర్ శబరి**



బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 18: మండల పరిధిలో ఉన్న ప్రభాత్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమానికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏ.కోడూరు టీడీపీ నాయకులు వడ్డు మధుసూదన్ రెడ్డి ఎంపీ డాక్టర్ శబరి వెంట పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలపై ఎంపీ శబరి ఆయనతో మాట్లాడారు. "మీరు చేస్తున్న సేవా కార్యక్రమాలను నేను గమనిస్తూనే ఉన్నాను. ప్రజలకు అందుబాటులో ఉంటూ మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పార్టీ కోసం మరింత కష్టపడి పనిచేయాలి. మీకు ఎలాంటి సహాయం అవసరమైనా నన్ను సంప్రదించండి" అని డాక్టర్ శబరి, వడ్డు మధుసూదన్ రెడ్డితో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రజా సేవతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మధుసూదన్ రెడ్డిని ఎంపీ శబరి అభినందించడం కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచింది. ఎంపీ తన సేవా కార్యక్రమాలను గుర్తించి ప్రోత్సహించడంపై మధుసూదన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# ఆళ్లగడ్డ మండల అభివృద్ధికి అధికారులు అందరూ కృషి చేయాలి

**-ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి**
**-అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**




ఆళ్లగడ్డ, ప్రతినిధి సెప్టెంబర్ 18 పల్లె వెలుగు

ఆళ్లగడ్డ మండల అభివృద్ధికి సహకరించిన అధికారులకు, జెడ్పిటిసి లకు, ఎంపీటీసీలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ మండల చివరి సర్వసభ్య సమావేశం ఎంపీడీవో నూర్జహాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆయా శాఖలో జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించారు. చివరగా ఎంపీపీ గజ్జల



రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎంపీపీగా తన హయాంలో మండలంలో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగింది అన్నారు. అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. గ్రామాల్లో ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన జరుగుతున్నదని ప్రతి అధికారి గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టాలన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలని ఆయన కోరారు. ఈనెల 23న తమ పదవి కాలం ముగియ నున్నదన్నారు. ఈ సమావేశమే చివరి సర్వసభ్య సమావేశం అన్నారు. అనంతరం ఎంపీడీవో నూర్జహాన్, డిప్యూటీ ఎంపీడీవో, సరళ, కార్యాలయ అధికార సిబ్బంది



మరియు కార్యదర్శులు ఎంపీపీ గజ్జల, జడ్పిటిసి రాచంరెడ్డి లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీలు నాసారి ప్రసాద్, దాదా పీర్, ఎంపీటీసీ లు కశెట్టి నాగేశ్వరరావు తదితరూలను సత్కరించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి శోభ వివేకవతి, ఉపాధి ఏపీవో ప్రతాప్, ఐసిడిఎస్ , ట్రాన్స్కో ఏఈ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కేడిసిసి మాజీ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, యాదవాడ నరసింహారెడ్డి, గంగుల రామిరెడ్డి, దామోదర్ రెడ్డి, నేట్ల రామకృష్ణారెడ్డి, కాంట్రాక్టర్ దామోదర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు ఎంపీటీసీ సభ్యులను సన్మానించారు.

# యువత భవిష్యత్తు కు కూటమి ప్రభుత్వం బలమైన భరోసానిస్తుంది కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూల్ :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి యువత భవిష్యత్తుకు



బలమైన భరోసానిస్తోందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.కర్నూలు నగరంలోని బీ క్యాంపులో గల సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన యువత భవితకు భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, ప్రభుత్వం నిరుద్యోగ యువతకు కలిపిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి వివరించారు.. అనంతరం ఎంపీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కలిపించక వారి భవిష్యత్తు ను గాలికి వదిలేసిందని మండిపడ్డారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీ.ఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగుల కలలను సాకారం చేస్తూ వేలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు...అంతే కాకుండా తాజాగా జాబ్ క్యాలెండర్ ద్వారా వివిధ ప్రభుత్వ శాఖలల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేస్తుందన్నారు..ఇక రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమన్న ఎంపీ,విద్యార్థులు, యువత మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.. అనంతరం కళాశాలలోని పలు సమస్యలను ప్రిన్సిపల్ నాగరాజా శెట్టి ఎంపీ దృష్టి కి తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు కళాశాల అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయిస్తానని ఎంపీ తెలిపారు..ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజా శెట్టి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా హరి కార్తికేయ వెంకట్రాయుడు జన్మదిన వేడుకలు

తాళ్లపూడి, సెప్టెంబర్ 18 పల్లె వెలుగు దినపత్రిక) జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ



కుమారుడు హరి కార్తికేయ వెంకట్రాయుడు జన్మదిన వేడుకలు తాళ్లపూడిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు పలువురు రాజకీయ ప్రముఖులు, వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు హాజరై బాబును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జి తలారి వెంకట్రావు, మాజీ మంత్రి, రాజమండ్రి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ హాజరై హరి కార్తికేయ వెంకట్రాయుడికి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. వీరితో పాటు ఎమ్మెల్సీలు కవురు శ్రీనివాస్, వంకా రవీంద్రనాథ్, రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ ఈ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అలాగే పలువురు రాజమండ్రి నియోజకవర్గ నాయకులు, పెద్ద సంఖ్యలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఈ వేడుకకు హాజరయ్యారు. తన కుమారుడి జన్మదిన వేడుకకు విచ్చేసి, బాబుకు ఆశీర్వాదాలు అందించిన వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులకు, ఇతర ప్రజాప్రతినిధులకు, రాజమండ్రి నియోజకవర్గ నాయకులకు, వైఎస్సార్సీపీ కుటుంబ సభ్యులందరికీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## అయినవిల్లిలో వైభవంగా లక్ష దూర్వార్చన

అయినవిల్లి, సెప్టెంబర్ 18 (పల్లె వెలుగు దినపత్రిక) గణపతి నవరాత్రోత్సవాల సందర్భంగా



అయినవిల్లి విఘ్నేశ్వర స్వామివారి ఆలయంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే వార్షిక లక్ష దూర్వార్చన పూజా కార్యక్రమం శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. ఉదయం 10:45 గంటలకు వేదపండితుల మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజల మధ్య ఈ బృహత్తర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన దూర్వా దళాలతో లక్ష సంఖ్యలో అర్చనలు నిర్వహిస్తూ విఘ్నేశ్వరుడిని విశేషంగా ఆరాధించారు. గణపతి నవరాత్రుల పర్వదినాల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందారు. ఈ లక్ష దూర్వార్చన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ విళ్ళ సూర్యనారాయణ, ఇతర ధర్మకర్తల మండలి సభ్యులు భక్తిప్రపత్తులతో పాల్గొన్నారు. ఉత్సవాల కోసం విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది, అర్చకులు ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసి పూజా కార్యక్రమాలను నిర్విఘ్నంగా నిర్వహించారు. విఘ్ననాథుని దివ్య కృపతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సర్వవిజయాలు సిద్ధించాలని ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని ప్రార్థించారు. గణపతి నవరాత్రుల ప్రత్యేక ఉత్సవాలు, లక్ష దూర్వార్చనల నేపథ్యంలో అయినవిల్లి దేవస్థానం ప్రాంగణం భక్తుల రద్దీతో కోలాహలంగా మారి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది

## బూరుగుపూడిలో ప్రధాన డ్రైనేజీ పరిశీలన


కిర్లంపూడి, సెప్టెంబర్ 18 (పల్లె వెలుగు దినపత్రిక) బూరుగుపూడి గ్రామంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ విస్తృత పర్యటన చేశారు. గ్రామంలో జాతీయ రహదారి నుండి ఎస్సీ కాలనీ మీదుగా ఎర్ర చెరువుకు వెళ్లే ప్రధాన డ్రైనేజీని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైన్ పూడికతీత, నీటి ప్రవాహానికి ఉన్న



అవరోధాలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ డ్రైనేజీ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు భరోసా కల్పించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించారు. ఇటీవల మెడకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ కార్యకర్త గురజాపు సత్తిబాబును కలిసి ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అదేవిధంగా ఇటీవల పాము కాటుకు గురైన మరో పార్టీ కార్యకర్త సోము పెద్దకాపును కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందేలా చూస్తామని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందుంటానని జ్యోతుల నవీన్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కుంచే తాతాజీ, పాఠం శెట్టి రవి, పాఠం శెట్టి నాగేశ్వరరావు (మీసాలు), పాఠం శెట్టి కొండరాజులు, కుంచే శ్రీనివాస్, మురా సత్తిబాబు, బాలుకల చిన్నోడు, పాఠం శెట్టి తమ్మారావు, బాలిన వెంకటేశ్వరరావు, మంచెం బాబ్జి, పాఠం శెట్టి రాంబాబు, సోము పుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

### ఇంటి వద్దకే సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన జ్యోతుల నవీన్

కిర్లంపూడి, సెప్టెంబర్ 18 (పల్లె వెలుగు) ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన



రూ. 1,60,456 విలువైన చెక్కులను కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, జగ్గంపేట అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ శుక్రవారం పంపిణీ చేశారు. లబ్ధిదారులైన జాజిమొగ్గల సుబ్బలక్ష్మి, కాలపు రెడ్డి సుబ్బలక్ష్మి, మొగిలి రూపా దేవి, కంద దొంగబ్బాయి, కంద వీరబాబు ఇళ్లకు నేరుగా వెళ్లి ఆయన ఈ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో పేదవాడికి వైద్యం భారం కాకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన సీఎం సహాయనిధికి కూటమి ప్రభుత్వం మళ్లీ ప్రాణం పోసిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ తక్షణ సాయం అందేలా చూస్తోందని చెప్పారు. సింహాద్రిపురంలో అనారోగ్యంతో దరఖాస్తు చేసుకున్న వీరికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో వెంటనే చెక్కులు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. అనంతరం గ్రామంలోని వినాయక మండపాన్ని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటి వద్దకే వచ్చి సాయం అందించడం పట్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే నెహ్రూ, జ్యోతుల నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరం రెడ్డి కాశిబాబు, తోట రవి, చదరం చంటిబాబు, తూము కుమార్, కుర్ల చినబాబు, కాళ్ల వెంకటేష్, బోదిరెడ్ల సుబ్బారావు, బుర్రి సత్తిబాబు, రేఖ బుల్లి రాజు, గండే కాశి, కాకిలేటి రాయుడు, కాకిలేటి బుజ్జి, కంద సత్యానందం, నంది రాజారావు, నంది బాలకృష్ణ, కాకిలేటి వీర్రాజు, కంద అప్పన్న, కాకిలేటి జయబాబు, గొల్లపల్లి సూరిబాబు, మాదేపల్లి నందీశ్వరుడు, కాకిలేటి రాజా తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమం, కూటమి పాలనపై ప్రజల్లో నమ్మకం

కాట్రేనికోన, సెప్టెంబర్ 18 పల్లె వెలుగు ప్రభుత్వం



చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించే ఉద్దేశంతో కాట్రేనికోన మండల పరిధిలోని పల్లంకుర్రు గ్రామపంచాయతీలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. క్లస్టర్ 5, యూనిట్ 26, బూత్ నెంబర్ 122 పరిధిలోకి వచ్చే రామాలయం పేట, మచ్చా వారి పేట, గొల్ల గరువు తదితర గ్రామాలలో ఈ కార్యక్రమం చురుకుగా సాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంట్రు సుదీర్ పాల్గొని, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వ సుపరిపాలన, సంక్షేమ పథకాలపై ప్రజల్లో పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఆయన ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను, భవిష్యత్తు ప్రణాళికలను తెలియజేశారు. పార్టీ సీనియర్ నాయకులు పెనుమత్స రాంబాబు రాజు, భూపతి రాజు వర్మ, ముమ్మిడివరం నియోజకవర్గం తెలుగు మహిళా నాయకురాలు సాపే దుర్గ పాల్గొని ప్రభుత్వ పథకాలపై మహిళలకు, యువతకు అవగాహన కల్పించారు. వీరితో పాటు ఇసుక పట్ల వెంకటరమణ, యనమదల వెంకటరమణ, పెనుమచ్చ వెంకటరాజు, దండుమేను రాము, మేడపాడు గణేష్, గాలి రుద్రం తదితరులు ఈ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరుతున్న లబ్ధిని ప్రజలకు వివరిస్తూ, అర్హులందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పేద ప్రజల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వారు గడపగడపకూ వెళ్లి వివరించారు

# బీసీ నేతల ఆత్మీయ సమావేశం

దొండపూడి, సెప్టెంబర్ 18 (పల్లె వెలుగు) గోపాలపురం మండలం దొండపూడి గ్రామంలోని శ్రీ సిద్ధి వినాయక మండపంలో జ్యోతీరావ్ పూలే బీసీ సమైక్య ఆధ్వర్యంలో బీసీ నేతల ఆత్మీయ సమావేశం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి బీసీ నేతలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో తరలివచ్చారు. బీసీలందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి, అన్ని విషయాల్లోనూ ఐకమత్యంతో ముందుకు నడిపించడమే ఈ సమైక్య ప్రధాన ఉద్దేశమని వక్తలు స్పష్టం చేశారు. ఐక్యమత్యంతోనే బీసీల సమగ్రాభివృద్ధి, వారి సామాజిక మరియు రాజకీయ ఎదుగుదల సాధ్యమవుతుందని నాయకులు ఉద్ఘాటించారు. రాష్ట్రంలో బీసీల పురోగతికి ఈ విధమైన ఐక్య వేదికలు ఎంతో దోహదపడతాయని, భవిష్యత్తులో బీసీ హక్కుల సాధనకు అంతా కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ఆత్మీయ సమావేశానికి రొంగల సత్యన్నారాయణ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో దొండపూడి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్యాల రాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు ముత్యాల పద్మప్రియ, హాజ్ కమిటీ సభ్యులు షేక్ మీరాసాహెబ్, టీడీపీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు అనిమెల్లి శ్రీనివాస్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఆంకోలు పెద్దిరాజు పాల్గొన్నారు. అలాగే మైనారిటీ టీడీపీ నాయకులు షేక్ మాబు, ఖాసీం సాహెబ్, పీరు సాహెబ్, ఎస్ ఎమ్ భాషా, షేక్ మస్తాన్, భాషా, అజీజ్, మీరా వల్లీ, సత్తార్, అల్లీసాహెబ్,



షేక్ హుసెన్ హాజరయ్యారు. వీరితో పాటు టీడీపీ నాయకులు శిరపరపు శ్రీనివాస్, కీలపర్తి రాధాకృష్ణ, జయశివ సూర్యం, పిల్లి రామకృష్ణ, సిరపరపు సుబ్బారావు, టేకు సత్తిబాబు, మెడిసెట్టి అప్పారావు, సత్తిబాబు, రమేష్, తదితర బీసీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో, ఈ-టెండర్లు, షీల్డ్ టెండర్, బహిరంగ వేలం

వాడపల్లి, సెప్టెంబర్ 18 (పల్లె వెలుగు) కోనసీమ



తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో శుక్రవారం భక్తుల సౌకర్యాలకు సంబంధించిన పలు హక్కులకు ఈ-టెండర్, షీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం నిర్వహించారు. శ్రీ స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సెల్‌ఫోన్లు, లగేజ్ బ్యాగులను భద్రపరిచే హక్కుకు నిర్వహించిన షీల్డ్ టెండర్, బహిరంగ వేలంలో చొప్పెల్ల గ్రామానికి చెందిన శ్రీ తోరాటి నవీన్ కుమార్ రూ. 35 లక్షల 50 వేల వార్షిక మొత్తానికి హక్కును దక్కించుకున్నారు. గతంలో ఇదే హక్కు రూ. 30 లక్షల 9 రూపాయలకు దక్కినట్లు అధికారులు తెలిపారు గతంకంటే 5 లక్షల ఏభైవేలు రూపాయలు ఆదాయం అధికంగా వచ్చింది అని తెలిపినారు. అదేవిధంగా కార్ పార్కింగ్ నందు కొత్తగా నిర్మించిన 10 తాత్కాలిక షాపులకు బహిరంగ వేలం నిర్వహించగా మూడు సంవత్సరాలకుగాను 619200/- రూపాయలు ఆదాయం కొత్తగా వచ్చినది, శ్రీనివాస ప్రాంగణంలోని 15షాపులకు సంబంధించి బహిరంగ వేలం నిర్వహించగా 8 షాపులకు మాత్రమే బహిరంగ వేలం జరిగింది 8 షాపులకు సంవత్సరానికి 692272/- రూపాయలు వచ్చినది. గత పాటకంటేబు354672/- రూపాయలు ఆదాయం పెరిగినది. ఈ వేలంలో పలువురు వ్యక్తులు పాల్గొని ఆయా హక్కులను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, లక్ష్మీపోలవరం గ్రూప్ టెంపుల్స్ ఈఓ పరిశీలకులుగా పాల్గొని పర్యవేక్షించారు

# 30 ఏళ్ల డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 18 (పల్లె వెలుగు)



స్థానిక 10వ డివిజన్ పద్మావతి నగర్‌లో సుమారు 30 ఏళ్లుగా ప్రజలను వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన పద్మావతి నగర్‌లో రూ. 80 లక్షలతో చేపట్టనున్న ఆర్‌సీసీ డ్రైన్, అంతర్గత సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించిన తొలినాళ్లలో ఈ ప్రాంతంలోనే సమావేశాలు, మినీ మహానాడు నిర్వహించారని, అందుకే పద్మావతి నగర్‌తో పార్టీకి ప్రత్యేక భావోద్వేగ అనుబంధం ఉందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 10వ డివిజన్‌లో ఇప్పటికే రూ. 5.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే వెల్లడించారు. తాజాగా రూ. 80 లక్షలతో 1,080 మీటర్ల డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని, పద్మావతి నగర్‌లో రోడ్ల అభివృద్ధికి మరో రూ. 4 కోట్ల అంచనాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. నగరంలో చేపట్టనున్న రూ. 300 కోట్ల పుష్కర పనుల్లో పద్మావతి నగర్‌తో పాటు గాదాలమ్మ నగర్, అలకాపురి లే అవుట్ అభివృద్ధి పనులు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం బత్తినగర్ నుంచి జరుగుతున్న నీటి సరఫరాలో తగినంత ఒత్తిడి లేనందున, హైవే అవతల ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్ నుంచి పైప్‌లైన్ ద్వారా నీరందించేందుకు రూ. 15 లక్షలు మంజూరు చేశామన్నారు. జాతీయ రహదారుల శాఖ అనుమతులు వచ్చిన వెంటనే టెండర్లు నిర్వహించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ ఎన్నికలు జరగకపోవడం వల్ల 15వ ఆర్థిక సంఘం నిధులు అందకపోయినా, అందుబాటులో ఉన్న నిధులతో ప్రజలకు అవసరమైన పనులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాజమహేంద్రవరం నగరంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు

# జగ్గంపేటలో మెగా జాబ్ మేళాకు భారీ స్పందన

జగ్గంపేట, సెప్టెంబర్ 18 (పల్లె వెలుగు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) ఆధ్వర్యంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోపికృష్ణ పర్యవేక్షణలో జగ్గంపేటలో నిర్వహించిన జాబ్ మేళా-2026 కు విశేష స్పందన లభించింది. స్థానిక గోకవరం రోడ్డు, పోలవరం కెనాల్ పక్కన ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఈ మెగా జాబ్ మేళాను కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ మేళాకు 150 మందికి పైగా నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారు. టాటా క్యాపిటల్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీంద్రా, విప్రో, ఫాక్స్‌కాన్, రాయల్ ఎన్‌ఫీల్డ్, కియా, టాటా ఎలక్ట్రానిక్స్ వంటి 18 ప్రముఖ దిగ్గజ సంస్థలు పాల్గొని యువతకు ఉద్యోగావకాశాలను కల్పించాయి. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతలో ఆత్మవిశ్వాసం నింపారు. తమ నైపుణ్యానికి తగ్గ ఉద్యోగం రాకపోయినా, ముందుగా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యోగంలో చేరిన తర్వాత ప్రతిభను నిరూపించుకుంటూ అంచెలంచెలుగా ఎదగాలని సూచించారు. ఇప్పుడు సంపాదించే అనుభవం, సీనియారిటీ భవిష్యత్తులో వచ్చే ఉన్నత ఉద్యోగాలకు ఎంతో కీలకంగా మారుతుందని ఆయన తెలిపారు. ఉద్యోగం కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, తమ పిల్లలు ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు, కలలను నిజం చేసే సాధనమని స్పష్టం చేశారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అహర్నిశలు పనిచేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల ఏర్పాటు, జాబ్ మేళాల ద్వారా ప్రతి ఇంట్లో ఉద్యోగం ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి రేఖ బుల్లి రాజు, కళాశాల ప్రిన్సిపాల్ కె చెన్నారావు, ఎండీవో చంద్రశేఖర్, జగ్గంపేట మండల తెలుగు యువత అధ్యక్షుడు రాయి సాయి తదితరులు పాల్గొన్నారు



# విద్యాసంస్థల్లో నిరంతర తనిఖీలు

## విద్యార్థులతో భోజనం చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, సెప్టెంబర్ 18 పల్లె వెలుగు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నిరంతర తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం తరపున అందుతున్న మౌలిక వసతులు, విద్యా బోధన, ఇతర సౌకర్యాలను ఆయన క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించారు. ప్రధానంగా మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించిన ఎమ్మెల్యే, నేరుగా విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేశారు. భోజనం రుచి, వడ్డించే విధానం, ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా నిర్ధారించుకున్నారు. భోజన నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని నిర్వాహకులకు స్పష్టం



చేశారు. అనంతరం విద్యార్థులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి వారి విద్యాభ్యాసం, కళాశాలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని, ఏవైనా మౌలిక సమస్యలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థల నిర్వహణ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. విద్యాశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, వారి ఉజ్వల భవిష్యత్తు, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన ఉద్ఘాటించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో మద్దిపాటి శివరామకృష్ణ, సూరపనేని చిన్ని, కాకర్ల దొరబాబు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

☛ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, సెప్టెంబర్ 18 పల్లె వెలుగు




శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రీవెన్స్, డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపే దిశగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ప్రభుత్వ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వాములయ్యారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ, గ్రామీణ, పట్టణ, మరియు ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి సుమారు 120 వినతి పత్రాలను ఎమ్మెల్యే స్వీకరించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా విన్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, అక్కడే ఉన్న సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించేలా నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు. డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమానికి కూడా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. నియోజకవర్గ ప్రజలు ఫోన్ ద్వారా ఎమ్మెల్యేను నేరుగా సంప్రదించి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఫోన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రజలు తెలిపిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వెంటనే వాటికి పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు

# పేదల పాలిట వరం సీఎం సహాయనిధి

చాగల్లు, సెప్టెంబర్ 18 పల్లె వెలుగు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఒక గొప్ప వరంగా నిలుస్తోందని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. చాగల్లు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు. నెలటూరు, మార్కొండపాడు, బ్రాహ్మణగూడెం, చిక్కాల, చంద్రవరం, ఎస్. ముప్పవరం, ఊనగట్ల, కలవలపల్లి, చాగల్లు, దారవరం గ్రామాలకు చెందిన మొత్తం 26 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 12,93,607 విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను, అందుతున్న వైద్య చికిత్సల వివరాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం అన్ని



విధాలుగా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో ముందుకు సాగుతున్నాయని, కష్టాల్లో ఉన్న ప్రజలను నిరంతరం ఆదుకుంటున్న నాయకత్వానికే ప్రజలు పట్టం కట్టాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రమని, పంటలు సమృద్ధిగా పండితేనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు, వెలిగొండ ప్రాజెక్టు వంటి ప్రతిష్ఠాత్మక నీటిపారుదల ప్రాజెక్టులను వేగవంతం చేయడం, నదుల అనుసంధానం చేపట్టడం ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే అద్భుతమైన దీర్ఘకాలిక విజన్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రమే ఉందని కొనియాడారు. నదుల అనుసంధానంతో రాష్ట్ర వ్యవసాయ ముఖచిత్రం సమూలంగా మారుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సాయం పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తున్న విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రానికి అవసరమని, రాబోయే 2029, 2034 సంవత్సరాలలో కూడా చంద్రబాబే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నారు

## పోషణ మాసోత్సవం, సామూహిక సీమంతాలు



తాళ్లరేవు, సెప్టెంబర్ 18 పల్లె వెలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం, సామూహిక సీమంతాల కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా, తాళ్లరేవు ఐసీడీఎస్ సీడీపీఓ వై శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భిణులకు సంప్రదాయబద్ధంగా సామూహిక సీమంతాలు నిర్వహించి, నిత్య జీవితంలో పౌష్టికాహార ప్రాముఖ్యతను విపులంగా వివరించారు. గర్భిణీ దశలో శరీరానికి అవసరమైన పోషకాలు లోపిస్తే తల్లీబిడ్డలకు జరిగే అనర్థాలు, గర్భస్థ శిశువుపై పడే ప్రభావం, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి స్పష్టమైన అవగాహన కల్పించారు. తల్లీబిడ్డల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం గర్భిణులు తప్పనిసరిగా సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు వివిధ రకాల పోషక విలువలతో కూడిన సహజ సిద్ధమైన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. తృణధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు తదితర బలవర్ధకమైన ఆహార పదార్థాలతో చేసిన వంటకాలను ప్రదర్శనలో ఉంచి, వాటిలోని పోషకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు జడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, స్థానిక తహసీల్దార్ వీరభద్రరావు, ఎంపీడీఓ స్వర్జన్, ఎంఈఓ ఏ మంగాయమ్మ పాల్గొని గర్భిణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పర్యవేక్షకులు జె నిబావాని, కనకరత్నం, సిహెచ్ నాగలక్ష్మి, రమణకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## మరణంలోనూ వెలుగులు నింపిన మానవత్వం

నల్గొండ/రసూల్‌పూర్, సెప్టెంబర్ 18 (ఆంధ్రప్రదేశ్ సమాచారం, దినపత్రిక) నల్గొండ మండలం రసూల్‌పూర్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తీగల అమృత (45) శుక్రవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆమె ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. అయితే, తీవ్రమైన పుట్టెడు దుఃఖంలోనూ అమృత కుటుంబ సభ్యులు తీసుకున్న ఉదారమైన మానవతా నిర్ణయం అందరినీ కంటతడి పెట్టించడంతో పాటు ప్రశంసలు అందుకుంటోంది. అమృత భౌతికకాయం నుంచి నేత్రాలను దానం చేసి, ఇద్దరు అంధుల జీవితాల్లో నూతన వెలుగులు నింపేందుకు కుటుంబీకులు ముందుకు వచ్చారు. ఆత్మీయురాలిని కోల్పోయిన తీరని బాధలోనూ ఇతరుల జీవితాల్లో చూపును ప్రసాదించాలని ఆలోచించడం అత్యంత ఆదర్శనీయమని గ్రామస్థులు కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గుండెబోయిన సైదులు, తీగల శంకర్, జలంధర్ తదితరులు అమృత భౌతికకాయానికి నివాళులర్పించి, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దాతృత్వాన్ని అభినందించారు.

## పైడిమెట్ట పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డుల పంపిణీ

తాళ్లపూడి, సెప్టెంబర్ 18 (పల్లె వెలుగు దినపత్రిక) పైడిమెట్ట గ్రామ మండల పరిషత్ బేసిక్



ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి శుక్రవారం ఉచితంగా గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. స్థానికంగా ఒక బట్టల దుకాణంలో ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్న సిర్రా సుజిత్ ఆశిష్ కుమార్ తన సొంత ఖర్చులతో సుమారు నాలుగు వేల రూపాయల వ్యయంతో ఈ గుర్తింపు కార్డులను తయారు చేయించి పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు మాట్లాడుతూ సిర్రా సుజిత్ ఆశిష్ కుమార్ చేస్తున్న సేవలను కొనియాడారు. బట్టల దుకాణంలో పనిచేస్తూ తక్కువ జీతం పొందుతున్నప్పటికీ, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అవసరాలకు ముందుండి సాయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో కూడా పాఠశాలకు మెగాఫోన్, మాస్ డ్రిల్ డ్రమ్, విద్యార్థులకు ఉచిత రాత పుస్తకాలను సుజిత్ అందజేశారని గుర్తుచేశారు. దాతృత్వంలో ఆయన అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. విద్యాభివృద్ధి పట్ల తనకున్న సామాజిక బాధ్యతను చాటుకున్న సిర్రా సుజిత్ ఆశిష్ కుమార్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు దుస్సాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయులు ధర్మాన రాము, పాఠశాల సిబ్బంది చిట్టెమ్మ, రామలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## దివ్యాంగుల కోసం ఉచిత కృత్రిమ అవయవాల కొలతల శిబిరం

తాళ్లపూడి, సెప్టెంబర్ 18 (పల్లె వెలుగు దినపత్రిక) మానవసేవే పరమావధిగా, సమాజమే కుటుంబంగా భావిస్తూ చిడిపికి చెందిన దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో




తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడిలో మొట్టమొదటిసారిగా దివ్యాంగుల కోసం అతిపెద్ద ఉచిత కొలతల శిబిరం ఏర్పాటు చేశారు. ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు తాళ్లపూడిలోని డాక్టర్ మూర్తి హాస్పిటల్ (మంగన్న సర్జికల్ అండ్ మెటర్నిటీ నర్సింగ్ హోమ్) నందు ఈ ప్రత్యేక కార్యక్రమం జరగనుంది. ప్రమాదాల వల్ల లేదా షుగర్ వ్యాధి కారణంగా చేతులు, కాళ్లు కోల్పోయిన వారికి ఈ శిబిరం ద్వారా బెంగళూరు వైద్యుల పర్యవేక్షణలో సాఫ్ట్ లైనర్‌తో కూడిన జైపూర్ లెగ్స్, కాలిపర్స్‌ను పూర్తిగా ఉచితంగా అమర్చనున్నారు. ఈ సదవకాశాన్ని కేవలం తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వారే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేద దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఉచిత అవయవాలు పొందాలనుకునే వారు సెప్టెంబర్ 27వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. దివ్యాంగులను నడిపించాలనే మంచి మనస్సుతో, వారి ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ ప్రత్తిపాటి నాగరాజు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు జోడాల వెంకటేశ్వరరావు, మణిమెల అంకబాబు, రామంచ ప్రవీణ్ భాగస్వాములుగా ఉన్నారు. రిజిస్ట్రేషన్ మరియు ఇతర వివరాల కోసం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ జోడాల వెంకటేశ్వరరావును 9989526470 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు

## హెచ్ఐవి, ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు

తాళ్ళరేవు, సెప్టెంబర్ 18 (పల్లె వెలుగు దినపత్రిక) బీమాబాయి మహిళా మండలి




ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సూచనలతో ఈ సదస్సును ఏర్పాటు చేశారు. దిశ, బీమాబాయి మహిళా మండలి సంయుక్త సహకారంతో ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్‌లో భాగంగా ఆరోగ్య అంశాలపై స్థానికులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి ఎలా సంక్రమిస్తుంది, ఏ మార్గాల ద్వారా సంక్రమించదు తదితర అంశాలను ప్రజలకు స్పష్టంగా వివరించారు. ఎయిడ్స్ పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగిస్తూ, వ్యాధి రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. హెచ్ఐవి బాధితుల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ వివక్షత చూపకూడదని, వారిని సమానంగా ఆదరించాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్ఐవి, ఎయిడ్స్‌కు సంబంధించిన పరీక్షలు, వైద్య సేవలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని ప్రజలకు వివరించారు. వ్యాధికి సంబంధించిన సమాచారం, ఇతర సహాయక చర్యల కోసం 1097 టోల్ ఫ్రీ నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే హెచ్ఐవి, ఎయిడ్స్ చట్టం 2017 నిబంధనలు, ఏఆర్టీ మందుల కేంద్రాల ప్రాముఖ్యత, వాటి ద్వారా అందే సేవలపై అవగాహన కల్పించారు. సదస్సు అనంతరం స్థానిక ప్రజలకు వ్యాధి నిర్మూలన, నియంత్రణపై రూపొందించిన ఐఈసీ కరపత్రాలను పంపిణీ చేశారు

## వేతనాల పెంపుకై వీఆర్ఏల నిరసన దీక్ష

కాట్రేనికోన, సెప్టెంబర్ 18పల్లె వెలుగు తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన నిరసన దీక్ష మూడవ రోజుకు చేరుకుంది. పెరుగుతున్న



నిత్యావసరాల ధరలకు అనుగుణంగా వేతనాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను పోషించుకోలేక ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని వీఆర్ఏలు వాపోయారు. తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వారు ఈ ఆందోళన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం గతంలో తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో నామినీలుగా పనిచేస్తున్న వారిని తక్షణమే వీఆర్ఏలుగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, వీఆర్ఏలందరికీ వెంటనే పే స్కేలు విధానాన్ని అమలు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ సమస్యలను పరిష్కరించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. న్యాయమైన తమ డిమాండ్లు నెరవేరేంత వరకు ఈ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com